నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్

హోటళ్లలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న శ్రవణ్

చిట్యాల, జూన్ 24: హోటళ్ల నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ పరిధిలోని హోటళ్లు, దాబాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం హోటళ్లల్లో ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది సురేష్ తదితరులు ఉన్నారు.

పంచాయతీకి కుర్చీల బహూకరణ

కుర్చీలను బహూకరిస్తున్న రాష్ట్ర నాయకుడు వల్లభ్‌రెడ్డి

నిడమనూరు, జూన్ 24: మండలంలోని పార్వతీపురం గ్రామ పంచాయతీకి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం సొంత ఖర్చులతో కుర్చీలను బహూకరించారు. నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయంలో కుర్చీలు లేకపోవడంతో చైర్మన్ సత్యం స్పందించి రూ.6 వేల వ్యయంతో కుర్చీలను కొనుగోలు చేశారు. ఈ కుర్చీలను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి వల్లభ్‌రెడ్డి చేతుల మీదుగా పంచాయతీ కార్యాలయానికి అందజేశారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

దుకాణాలను తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ విజయ్‌భాస్కర్

మునుగోడు, జూన్ 24: మండల కేంద్రంలోని దుకాణారులకు ప్లాస్టిక్ నిషేధంపై అధికారులు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మంగళవారం పలు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధం అమలు చేయని దుకాణాదారులకు రూ.13వే జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ స్వరూపరాణి, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్ఆర్ఐ చేయూత

చండూరు, జూన్ 24: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అమెరికాకు చెందిన నంద్యాల కిరణ్ కుమార్ రెడ్డి రూ.10వేలను ప్రోత్సాహం కింద అందించారు. పదో తరగతి ఫలితాల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాపర్‌గా నిలిచిన సరిపెల్లి మోనికకు రూ.5వేలు, ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఎంపికైన రాఘవేంద్రకు రూ.5వేల చొప్పున నగదును ప్రధానోపాధ్యాయుడు భిక్షం మంగళవారం విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు మమత పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

రామగిరి, జూన్ 24: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పవర్లూమ్ వీవర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు చంద్రశేఖర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రాములు, భద్రయ్య, గిరిబాబు, శ్రీవాణి పాల్గొన్నారు.

'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్

త్రిపురారం, జూన్ 24: మండల కేంద్రంలోని రైతువేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా, వ్యవసాయ యంత్ర పరికరాలు, వానాకాలం వరి పంట బోనస్ తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఏఈవో స్వాతి, రైతులు, తదితరులు ఉన్నారు.

గాలి దుమారానికి కూలిన స్తంభం

శాలిగౌరారం, జూన్ 24: మండలంలో సోమవారం రాత్రి భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ గాలి దుమారానికి మండలంలోని రామగిరి గ్రామ శివారులోని ముత్యాలమ్మ దేవాలయం వెనుక ఓ వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభం కూలిపోయింది. దీంతో పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వర్ష ప్రభావానికి పలు చోట్ల చెట్లు సైతం నేలకొరిగాయి. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడొద్దు

పెద్దవూర, జూన్ 24: యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలుర కళాశాలలో మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు చేసుకొని తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మంగ్తా భూక్యా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత దూరంగా ఉండాలి

నల్లగొండ సిటీ, జూన్ 24: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు స్లోగన్‌రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్ కోల్పోతామన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

దామరచర్ల: మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ప్లకార్డులు ప్రదర్శన

దామరచర్ల, జూన్ 24: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎంఈవో బాలాజీనాయక్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొత్తలపాలెం మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. చదువుకునే వయసులో తప్పుదారి పడితే కుటుంబాలు ఆగమైపోతాయన్నారు. ఉపాధ్యాయులు సూచనలతో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరహరి, ఉపాధ్యాయులు బాబ్లా, ఆయాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

'సేవాలాల్ సేన' మహాసభను విజయవంతం చేయాలి

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌నాయక్

దామరచర్ల, జూన్ 24: ఈనెల 26న హైదరాబాద్‌లో జరిగే సేవాలాల్ సేన మహాసభను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌నాయక్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మహాసభ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు, జాతికి జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని ఐక్యతతో పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలాజీనాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు వీరానాయక్ పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

మిర్యాలగూడ, జూన్ 24: ఈనెల 26న జరిగే సేవాలాల్

సేవాలాల్ సేన మహాసభ పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

సేనా రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని అడవిదేవులపల్లి మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలో మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నిడమనూరు, జూన్ 24: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసా విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో నిర్వహించిన ముఖా ముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఏఈఓ విజయచంద్ర, శివమారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి

నిడమనూరు, జూన్ 24: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో

రైతులతో ముఖాముఖిలో మార్కెట్ చైర్మన్ సత్యం

ప్రభుత్వ మార్గదర్శకాలను విధిగా పాటించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండల పరిధిలోని మార్లగడ్డలో ఇందిరమ్మ పక్కా ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు.

చట్టాలపై విద్యార్థినులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న సీడీపీవో మమత

మిర్యాలగూడ, జూన్ 24: మండలంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థినులకు మంగళవారం చట్టాలపై సీడీపీవో మమత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక, డాక్టర్ హేమాంజలి, జిల్లాల బాలల పరిరక్షణ విభాగం సభ్యురాలు రమణి, ఎడ్యుకేటర్ స్రవంతి, ప్రిన్సిపాల్ సరిత, ఆశ్రిత, కవిత పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి, జూన్ 24: విద్యార్థులకు బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంఈవో నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కస్తూర్బాగాంధీ గురుకుల బాలికల పాఠశాలలో బాల్య వివాహాలు, విద్యా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాందీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సరళ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ

కట్టంగూర్, జూన్ 24: బాల్య వివాహాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి రేవతి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నపురి జ్యోతీరావ్ పూలే బాలికల విద్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కావ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శారదారాణి, పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ ఆశ్రిత పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలి

మిర్యాలగూడ, జూన్ 24: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

పాఠశాలలపై చర్యలు

చందంపేట, జూన్ 24: నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాంనాయక్ అధికారులను డిమాండ్ చేశారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్ రూరల్, జూన్ 24: అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు నలపరాజు రమేష్ మంగళవారం స్కూల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ సీఎస్‌కు వినతి పత్రం అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నకిరేకల్, జూన్ 24: పట్టణ కేంద్రంలలోనని గవర్నమెంట్ దవాఖానా దగ్గర కొత్తగా ఏబీ స్విచ్ పెట్టడం కోసం బుధవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ ధర్మతేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

చిట్యాల, జూన్ 24: ఇస్త్రీ డై క్లీనింగ్ పట్టణ నూతన కమిటీని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య సమక్షంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అక్కెనపల్లి నాగయ్య, కార్యదర్శిగా యాదయ్య, గౌరవ సలహాదారులుగా ఆశయ్య, గౌరవ అధ్యక్షులుగా పెద్దులు, ఉపాధ్యక్షులుగా అర్జున్, శేఖర్, సహాయ కార్యదర్శిగా రాములు, వెంకన్న, కోశాధికారిగా సైదులు, కార్యవర్గ సభ్యులుగా అంజయ్య, వెంకన్న, సత్తయ్య, సత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముత్తయ్యయాదవ్

ఆర్ కృష్ణయ్యను సన్మానిస్తున్న ముత్తయ్యయాదవ్

చందంపేట, జూన్ 24: మండలంలోని కంబాలపల్లికి చెందిన చిమట ముత్తయ్యయాదవ్ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా మంగళవారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు. అనంతరం కృష్ణయ్యను సన్మానించారు.

కేతావత్ హన్న మృతి బాధాకరం

చందంపేట, జూన్ 24: మండలంలోని యల్మలమంద గ్రామ పంచాయతీ పరిధిలోని చౌటుట్లతండాకు చెందిన కేతావత్ హన్న మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం కేతావత్ హన్న కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

ఎస్ఐను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఎస్ఐ నరేష్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

త్రిపురారం, జూన్ 24 నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కైగూరి నరేష్‌ను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రస్తుత ఇన్‌చార్జి అధ్యక్షుడు వెంకటాచారి, శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణ, మడుపు వెంకటేశ్వర్లు, కలకొండ వెంకటేశ్వర్లు, దస్తగిరి, హన్మంతునాయక్, ఏడుకొండలు, వెంకన్న, రాంరెడ్డి, రామలింగయ్య, రఫీ తదితరులు ఉన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

చండూరు, జూన్ 24: అప్పుల బాధలు భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అన్నెపురెడ్డి మహేష్(30) మద్యానికి బానిసై అప్పు చేశాడు. చివరికి అప్పులకు వడ్డీ ఎక్కువ కావడంతో మానసిక ఒత్తిడికి గురై సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడు. కుటుంబ సభ్యులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకన్నగౌడ్ తెలిపారు.

సీజ్ చేసిన ఇసుక వేలం పాట

చౌటుప్పల్ రూరల్, జూన్ 24: మండలంలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఇసుకను వేలం పాట నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వీరాబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు ఇంటి నిర్మాణ అనుమతులను వేలం పాటకు ముందే కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ నెల 26న తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జీవాల దొంగల ముఠా అరెస్టు

దొంగల ముఠా వివరాలను వెల్లడిస్తున్న సీఐ రాజు

కొండమల్లేపల్లి, జూన్ 24: చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జీ సీఐ రాజు అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని యాచారం షోషల్ వెల్ఫేర్ కాలేజ్‌లో ఇంటర్ చదువుతున్న ముగ్గురు నిందితులు, ఒక మైనర్ జల్సాలకు అలవాటు పడ్డారు. సులభంగా డబ్బు సంపాందించాలని రాత్రి సమయాల్లో గొర్రెలు, మేకలను దొంగలించి తక్కువ ధరకు విక్రయిస్తున్న నలుగురిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. కొండమల్లేపల్లి మండలంలోని మేగ్యాతండా గోపి చంద్, రంగారెడ్డి జిల్లాలోని కర్మన్‌ఘాట్ రాఘవేంద్ర కాలనీకి చెందిన స్టాలిన్ ఇలియాస్ సాయి చరణ్, చింతపల్లి మండంలోని గౌరారంకి చెందిన శివ, మరో బాల నేరస్తుడిని అదుపులో తీసుకుని విచారించగా నిజం ఒప్పుకున్నారు. ఈ మేరకు నిందితుల నుంచి 32 మేకలు, గొర్రెలు రూ. 2.20 లక్షల నగదు సాధీనం చేసుకున్నారు. కేసును చేధించిన ఎస్ఐ రమేష్, క్రైమ్ సిబ్బంది హనుమానాయక్, భాస్కర్, నవీన్‌రెడ్డిలను సీఐ అభినందించారు.

మెడికల్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నీలగిరి, జూన్ 24: జిల్లాలో ఖాళీగా ఉన్న నాలుగు బస్తీ దవాఖానాల్లో మెడికల్ ఆఫీసర్ పోస్టులకు ఈనెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిన పనిచేసేందుకు ఆసక్తిగల వారు డీఎంహెచ్ఓ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 27న కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఎంజీయూలో ఓబీఈపై శిక్షణ

రామగిరి, జూన్ 24: నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో మంగళవారం అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్(ఓబీఈ)పై అధ్యాపకులకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్వాలిటీ అక్రిడేషన్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ అధికారి రవీందర్‌రెడ్డి హాజరై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి, ఆడిట్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ జయంతి, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నార్కట్‌పల్లి జూన్ 24: మండలంలోని ఔరవాణి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుకు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

నోట్ పుస్తకాలు అందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు కోటయ్య

మిర్యాలగూడ, జూన్ 24: ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు దాతలు అందించే సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు గుడిపాటి కోటయ్య అన్నారు. మంగళవారం మండలంలోని జప్తివీరప్పగూడెం పాఠశాలలోని విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ సహకారంతో ప్లేట్లు, వాటర్ బాటిళ్లు, నోట్ పుస్తకాలు, పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాలను బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి

శాలిగౌరారం, జూన్ 24: పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈవో సైదులు, ఏపీఓ జంగమ్మ, ఏపీఎం రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గుర్రంపోడ్, జూన్ 24: మండలంలోని కేజీబీవీ, మోడల్ హాస్టల్‌ను జీసీడీఓ అరుంధతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రణాళికతో బోధించాలని సూచించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి చెప్పారు. అనంతరం విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించారు. ఆమె వెంట పాఠశాల ప్రత్యేక అధికారిణి విజయశ్రీ, సిబ్బంది రాధ, సులోచన, కవిత, ఉమాదేవి, ధనలక్ష్మి, నెహదీప్తి, నీలవేణి, జ్యోతి, కేర్ టేకర్ స్వాతి, ప్రమీల, బోధనేతర సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

నార్కట్‌పల్లి జూన్ 24: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని మాజీ ఉప సర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానికంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మహ్మద్ ఇస్మాయిల్ పదవీ విరమణ కార్యక్రమానికి హాజరయ్యారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

సమావేశంలో డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

మునుగోడు, జూన్24: మహిళలు స్వశక్తితో ఎదగాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘాలకు, నూతన పాలకవర్గ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా మహిళలకు ప్రభుత్వం అందించే చేయూతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ విజయ్‌భాస్కర్, ఏపీఎం మైసేశ్వరరావు, సీసీఎస్‌లు పాల్గొన్నారు.

కల్లేపల్లి ఆలయ ఆదాయం రూ.48. 66 లక్షలు

దామరచర్ల, జూన్ 24: మండలంలోని కల్లేపల్లి బంగారుమైసమ్మ ఆలయ వార్షిక ఆదాయం లెక్కించగా రూ. 48. 66లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో కొండారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలయంలో ప్రసాదాలు తదితర పూజాసామగ్రి అమ్ముకునేందుకు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. కొబ్బరికాయలకు రూ.17. 30 లక్షలు, దున్నపోతులను సేకరించుకునేందుకు రూ.19. 30 లక్షలు, లడ్డు ప్రసాదం విక్రయానికి రూ.5.75 లక్షలు, తలనీలాలు సేకరించేందుకు రూ.2.20 లక్షలు, కొబ్బరి చిప్పల సేకరణకు రూ.2.01 లక్షలకు వేలం పాడినట్లు తెలిపారు. గతేడాదికి ఆదాయంతో పోల్చితే రూ.56 వేలు తగ్గిందని కొండారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దస్రూనాయక్, సభ్యులు మాలూనాయక్, మాజీ సర్పంచ్‌లు జనార్దన్, పాచ్యూ పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో వంద మొక్కలు నాటాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో విజయకుమారి

త్రిపురారం, జూన్ 24: మండలంలోని అన్ని పాఠశాలల్లో కనీసం వంద మొక్కలు నాటాలని ఎంపీడీవో కునిరెడ్డి విజయకుమారి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రవి, ఏపీవో శ్యామల, ఏపీఎం అశోక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, రవి, బాబు, వెంకటేశ్వర్లు, వరమ్మ, సక్రునాయక్, హనుమానాయక్, లత, రామకృష్ణ, బాలయ్య, రాములు పాల్గొన్నారు.

అమెరికా దాడిని ఖండించాలి

– వామపక్షాల డిమాండ్

మిర్యాలగూడ, జూన్ 24: ఇరాన్‌పై అమెరికా దాడిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌లు కోరారు. వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం యాద్గార్‌పల్లిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మట్టయ్య, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మల్లేష్, జిల